క్లుప్తంగా

రైతుభరోసాకు దరఖాస్తులు చేసుకోవాలి

గంభీరావుపేట: జనవరి 1లోపు కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందని రైతులు ఈ నెలాఖరులోపు రైతు భరోసా కోసం దరఖాస్తులు చేసుకోవాలని గంభీరావుపేట మండల వ్యవసాయాధికారి సలావుద్దీన్ తెలిపారు. వ్యవసాయ విస్తీర్ణాధికారులు, వ్యవసాయశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. ఇంతకుముందు రైతుభరోసా డబ్బులు బ్యాంక్‌లో జమైనవారు మళ్లీ దరఖాస్తులు చేయాల్సిన అవసరం లేదని ఏవో తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



ముస్తాబాద్: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పారా లీగల్ వలంటీర్లు పేర్కొన్నారు. మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత బాలికల పాఠశాలలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యా హక్కు చట్టం, సైబర్ నేరాలు, పోక్సో కేసులు, నియంత్రణపై అవగాహన కల్పించారు. జిల్లా న్యాయసేవాధికారి సంస్థ జిల్లాలోని మారుమూల గ్రామాల్లో లీగల్ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. అడ్వకేట్ సంతోష్‌రెడ్డి, పారా లీగల్ వలంటీర్లు కూర సంతోష్, లావణ్య, భార్గవి, సంజన, చందన, హెచ్‌ఎం రవీందర్, ఉపాధ్యాయులు ఎల్లారెడ్డి, జ్యోత్స్న, జ్యోతి, రాణి తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డుగా మార్చాలి

బోయినపల్లి: మండలంలోని జగ్గారావుపల్లి నుంచి రత్నంపేట గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డును బీటీరోడ్డుగా మార్చాలని సీపీఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ పేర్కొన్నారు. నాయకులతో కలిసి సోమవారం ధ్వంసమైన రోడ్డును పరిశీలించారు. బీటీరోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇక్కడ అత్తెన రాజయ్య, గడ్డి శ్రీధర్, రామంచ వంశీ, తదితరులున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న పోలీస్

కోనరావుపేట: మండలకేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సైబర్‌మోసాలపై అవగాహన కల్పించారు. కానిస్టేబుల్ అభిషేక్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఖాకీ కిడ్స్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు సైబర్ మోసాలు, ఆన్‌లైన్‌లో జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు. ఏదైనా ఆన్‌లైన్ మోసానికి గురైతే 1930కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకం

తంగళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన పద్మశాలీ యూత్ రాష్ట్ర నాయకుడు అంకారపు మహేశ్ సోమవారం బీసీ సాధికారిత సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ సందర్భంగా వేములవాలో జరిగిన బీసీ సాధికారిత సంఘం, తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారిక సంఘం జిల్లాస్థాయి రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య నియామకపత్రం అందించారు. జిల్లా బీసీ సాధికారత సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభిషేకంపై ఆరోపణలు

వేములవాడ: వేములవాడ రాజన్న ఆలయంలో సోమవారం గర్భగుడిలో వరంగల్‌కు చెందిన ఓ భక్తుడు ప్రతి సోమవారం అభిషేకాలు నిర్వహించుకోవడంపై అదే జిల్లాకు చెందిన ఓ భక్తుడు ఎక్స్ వేదికగా సీఎంవో కార్యాలయం, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేయడంపై ఆలయ ఉద్యోగుల్లో, స్థానికుల్లో చర్చసాగింది. కాగా సదరు భక్తుడు గతంలోనే ప్రతి సోమవారం అభిషేకాలు చేసుకునేందుకు శాశ్వత టికెట్ పొందినట్లు సమాచారం.

కార్యవర్గం ఎన్నిక

ఎల్లారెడ్డిపేట: మండలంలోని మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరుకాపు సంఘ భవనంలో నిర్వహించిన ఎన్నికల్లో మండల ప్రధాన కార్యదర్శిగా మేగి నర్సయ్య, ఉపాధ్యక్షులుగా మిట్టపల్లి శ్రీధర్, ఉప్పుల రవిని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం సభ్యులను మండల అధ్యక్షుడు నంది కిషన్ సన్మానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరస కృష్ణహరి, సంఘం ప్రతినిధులు రాజం, బండారి బాల్‌రెడ్డి, బాధ రమేశ్, రాజం, పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: పెద్ద లింగాపూర్ అంబేడ్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా పసుల నరేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బట్టు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా శనిగరం అనిల్ కుమార్, కోశాధికారిగా సంజీత్, ప్రచార కార్యదర్శిగా దర్శనం నరేశ్,, శీలం రాజు, సంయుక్త కార్యదర్శిగా జాన్ సుందర్, శనిగరం మధు, కల్చరల్ కార్యదర్శిగా గొడిసెల రజినికాంత్, పసుల శ్రీకాంత్, ముఖ్య సలహా దారులుగా నర్సయ్య, రామంచ లచ్చ య్య, పసుల బాల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .



హరోం..హర



వేములవాడ: రాజన్నను సోమవారం 40 వేల మంది భక్తులు దర్శించుకున్నారు. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు భక్తుల ఏర్పాట్లను పరిశీలించారు.



చిటారుకొమ్మనా..

వేములవాడరూరల్: సాయంకాలం సూర్యుడు అస్తమిస్తుండగా.. ఆకాశంలో కనిపించిన దృశ్యం ఆకట్టుకుంది. తాటిచెట్టు చిటారుకొమ్మకు లైట్ బిగించినట్లు ఎర్రటి సూర్యుడు చూపరులను ఆకట్టుకుంది. ఈ దృశ్యం వేములవాడరూరల్ మండలంలోని హన్మాజీపేట శివారులో కనిపించింది.

ఎమ్మెల్యే ‘పల్లా’పై దాడి సిగ్గు చేటు



మాట్లాడుతున్న కంచర్ల రవిగౌడ్

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిపై కొంతమంది కాంగ్రెస్ గుండాలు దాడిచేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్‌వీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ అన్నారు. సోమవారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయాలని ప్రజల పక్షాన కోరితే జనగామ ఎమ్మెల్యేపై కాంగ్రెస్ గుండాలు దాడికి పాల్పడటం దేనికి సంకేతమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగితే లాఠీచార్జ్, అరెస్ట్ చేయడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. నాయకులు అనిల్ గౌడ్ , శ్రీకాంత్, సంపత్, నిఖిల్, అక్రమ్, అసిన్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, తదితరులు

సిరిసిల్లకల్చరల్: డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ జిల్లా (డోర్స్)శాఖ రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జిల్లా అధ్యక్షుడు పశువైద్యాధికారి రవీందర్‌రెడ్డి, కార్యదర్శి డీఆర్‌డీవో శేషాద్రి, కోశాధికారి, సీపీవో పీబీ శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షుడు జెడ్పీ సీఈవో వినోద్, ఎస్‌డీసీ రాధాబాయ్, డీపీవో రామకృష్ణ, ఇతర బాధ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెలకువలు నేర్చుకోవాలి



రోబోటిక్ కిట్లు అందిస్తున్న అధికారులు

సిరిసిల్ల ఎడ్యుకేషన్: శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు సంబంధిత అంశాలపై మెలకువలు నేర్చుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సైన్స్ ఆఫీసర్ దేవయ్య అన్నారు. జిల్లాలో ఆరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ జరిగిందన్నారు. జిల్లాలోని వెంకంపేట, గీతానగర్, తంగళ్లపల్లి, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపేట, గొల్లపల్లి పాఠశాలల్లో సోమవారం రోబోటిక్స్‌పై జేఎన్టీయూ విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా, 643 మంది విద్యార్థులు రోబోటిక్స్ ప్రాథమిక సూత్రాలను నేర్చుకున్నారు. సర్టిఫికెట్లతోపాటు ప్రతి విద్యాసంస్థకు రోబోటిక్స్ కిట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

ముస్తాబాద్: మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. నియోజకవర్గంలో అన్ని మండలకేంద్రాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉందని, కేవలం ముస్తాబాద్‌లో మాత్రమే కళాశాల లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లలేక ఉన్నత విద్యకు దూరమవుతున్నారన్నారు. మూడేళ్లుగా కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల సాధన కమిటీ కన్వీనర్ చింతోజు బాలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మెట రాజు, సుంచు మల్లయ్య, చందు, ముక్క మల్లయ్య, శ్రీకాంత్, విశాల్, మహేశ్, నాగరాజు, బాబు, చారి తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట : మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సీసీరోడ్డు పనులను ప్రారంభించారు. అనంతారం, ముస్కానిపేట, వల్లంపట్ల, పొత్తూరు, కందికట్కూర్, కృష్ణారావుపల్లె, ఇల్లంతకుంట, సోమారంపేట, అనంతగిరి, దాచారంల్లో పనులు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్, మాజీ ప్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఏఎంసీ వైస్‌చైర్మన్ ప్రసాద్, ఎండీ జమాల్, గొడుగు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని నారాయణపూర్‌లో రూ.20లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు సోమవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సాబేర బేగం సోమవారం భూమిపూజ చేశారు. ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ ఉపాధిహామీ నిధులు రూ.20లక్షలతో పీఆర్ రోడ్డు నుంచి మానేరువాగు వరకు సీసీరోడ్డు వేయనున్నట్లు తెలిపారు. నిధుల మంజూరుకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, నాయకులు నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, గంట బుచ్చగౌడ్, చెన్నిబాబు, మల్లారెడ్డి, నారాయణరెడ్డి, మహేందర్, దొమ్మాటి రాజు, మిందేటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాముని విగ్రహం ధ్వంసం

- బీజేపీ నాయకుల రాస్తారోకో
- విచారణ చేపట్టిన పోలీసులు



తంగళ్లపల్లి-సిరిసిల్ల మానేరు వంతెనపై బైఠాయించిన బీజేపీ శ్రేణులు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలంలోని కేసీఆర్‌నగర్‌లోని శ్రీసీతారామాలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు శ్రీరాముని విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు పార్టీ మండలాధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం ఆలయానికి చేరుకున్నారు. సిరిసిల్లరూరల్ సీఐ మొగిలి, తంగళ్లపల్లి ఎస్సై రామ్మోహన్ విగ్రహాలను పరిశీలించారు. దుండగులను పట్టుకొని శిక్షించాలని కోరుతూ బీజేపీ నాయకులు తంగళ్లపల్లి-సిరిసిల్ల మానేరు వంతెనపై ధర్నా చేపట్టారు. పోలీసులు అక్కడికి చేరుకొని నాయకులను ఠాణాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్

ఎల్లారెడ్డిపేట: ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ శివారులోని రాచర్లకోట ఏనుగుదిడ్డి వద్ద అనుమతులు లేకుండా మొరం, మట్టి తరలిస్తున్న జేసీబీ, ట్రాక్టర్లను సోమవారం రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ రామచంద్రం తెలిపిన వివరాలు. రాచర్లబొప్పాపూర్‌కు చెందిన కొందరు మైనింగ్, రెవెన్యూశాఖల అనుమతులు లేకుండా అక్రమంగా మొరం, మట్టిని తవ్వుతున్నారు. విశ్వసనీయ సమాచారంతో దాడులు చేసి రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. అనుమతులు లేకుండా మట్టి, మొరం, రాళ్లు, కంకరను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

చర్యలు తీసుకోవాలి

వేములవాడఅర్బన్: జాతీయ బీసీసంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల పర్శరాములును ఇటీవల ఎవరో గుర్తు తెలియని వ్యక్తి బెదిరింపు కాల్‌చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డవేణి పర్శరాములు అన్నారు. సోమవారం వేములవాడ మండలం సంకెపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇక్కడ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు కాసర్ల అరుణ్ కుమార్, సిలివేణి మల్లేశం, రాము, రమేశ్, గడ్డం నరేశ్, మహేశ్ యాదవ్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సిరిసిల్లటౌన్: జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు సిరిసిల్లలోని ఇంగ్లిష్ యూనియన్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ..ఫిబ్రవరి 17 నుంచి 20వరకు హైదరాబాద్‌లో జరిగే జాతీయ అంతర్‌జిల్లా (సబ్ జూనియర్స్) హ్యాండ్‌బాల్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు వర్షిత్, ప్రహర్షిత్, గుణభద్ర ఎంపికయ్యారన్నారు. వారిని సిబ్బందితో పాటుగా సన్మానించారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

సిరిసిల్లకల్చరల్: రెండు కూరలతో కూడిన భోజనాన్ని అందించలేమని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ స్పష్టం చేసింది. సోమవారం తమ డిమాండ్ల సాధనకు కలెక్టరేట్ ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షురాలు నడిగొట్టు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం పెట్టాలంటే ఒక్కో విద్యార్థికి రూ.25 చొప్పున చెల్లించాలన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా బిల్లులు పెంచాలన్నారు. కార్మికులకు ఇస్తామని హామీ ఇచ్చిన నెలసరి వేతనం రూ.10వేలకు పెంచాలన్నారు. అలాగే ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం బాధ్యులు మీసం లక్ష్మణ్, ఇతర కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు గాయాలు

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మసీదు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే... రహీంఖాన్ పేటకు చెందిన కమటం శృతి (30) తన ఆడబిడ్డ పద్మ (31)ను ఇల్లంతకుంట నుంచి తన స్కూటీపై రహీంఖాన్‌పేటకు వెళ్తున్నారు. గ్రామ మసీదు వద్ద ట్రాక్టర్ ఢీకొనడంతో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వీరిని కరీంనగర్‌లోని ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆర్‌ఐకి..

వీర్నపల్లి: బైక్ అదుపుతప్పి ఆర్‌ఐకి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్‌ఐ సంతోష్ సోమవారం విధులు ముగించుకొని వెళ్తున్నాడు. వీర్నపల్లి కంచర్ల ప్రధాన రహదారి వద్దకు చేరుకోగానే కోతులు అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. దీంతో తీవ్రగాయాలు కాగా అదే సమయంలో అటుగా వెళ్తున్న ఎస్సై ఎల్లయ్య గౌడ్ గమనించి 108 సమాచారం ఇచ్చారు. చికిత్స నిమిత్తం ఆర్‌ఐ సంతోష్‌ను సిరిసిల్లలోని ఓ ఆస్పత్రికి తరలించారు.



చందుర్తి : మండలకేంద్రంలోని ప్రధాన వీధిలో ఉన్న మురుగుకాలువ చెత్తాచెదారంతో నిండిపోయింది. దీంతో మురుగునీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కనీసం మురుగుకాలువల్లో నిండిన చెత్తను తొలగించాలని పలుసార్లు కోరినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మురుగుకాలువలను శుభ్రం చేయించాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : బండి ప్రదీప్‌కుమార్, గ్రామ ప్రత్యేకాధికారి, సెల్ నెం: 8008053377

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం



వేములవాడ అర్బన్ : మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



గంభీరావుపేట : మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సిరిసిల్లటౌన్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పెద్దూరులో క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ తాజా మాజీ కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణగారు ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బడుగు పెద్ద లింగయ్య, శ్రీనివాస్, బడుగు నాగరాజు, బ డుగు చిన్న లింగయ్య, పెద్ద రాజయ్య, కత్తెర ల చ్చయ్య, లింగంపల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడఅర్బన్: మందకృష్ణ మాదిగకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించడంపై వేములవాడ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు జింక శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అంబేడ్కర్ చౌక్ వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుండా థామస్, బొడ్డు రాములు, ఆనంద్, బాబు, మహేందర్, మనోజ్, శ్రీధర్, అనిల్ తదితరులున్నారు.

గంభీరావుపేట: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు దేశ అత్యుత్తమ పురస్కారం పద్మశ్రీ అవార్డు రావడంపై హర్షం వ్యక్తంచేస్తూ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి తిరుపతి, తిరుపతి, జగన్, నరేశ్, సందీప్, స్వామి, గణేశ్, ప్రవీణ్, రాము, శ్రీకాంత్, బీజేపీ మండల అధ్యక్షుడు గంట అశోక్ పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సావనపెల్లి బాలయ్య ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బాలయ్య మాట్లాడుతూ.. మందకృష్ణ మాదిగకు భారత ఉన్నత పురస్కారం పద్మశ్రీ రావడంపై హర్షం వ్యక్తంచేశారు. నాయకులు దుర్గయ్య, నర్సయ్య, దేవయ్య, వెంకటేశ్వర్లు, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు, రాష్ట్ర నాయకులు గుండ్రెడ్డి రాజు, జిల్లా కో కన్వీనర్ సావన పెల్లి రాకేశ్, మండల అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు తడకపల్లి భూమయ్య, నాయకులు కాసుపాక సురేశ్, పట్నం మహేందర్ రేగటి దేవదాసు బడుగు లింగం, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: తన జీవితాన్ని సామాజిక ఉద్యమాలకు అంకితం చేసిన మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ ప్రకటించడంపై మండలంలోని పలువురు హర్షం వ్యక్తం చేశారు. మందకృష్ణ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు కానాపురం లక్ష్మణ్, సోమారపు శరవింద్, బక్కి నర్సయ్య, ముక్క శంకర్, అంతర్పుల కనకరాజు, సామెల్, నేరెళ్ల శ్రీనివాస్, తిరుపతి, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: వీర్నపల్లిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గద్దరాశి భగవంతం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల నాయకులు రాజేశ్, రాజయ్య, రాజరాం, అశోక్ ఎల్లయ్య, దేవరాజు ఉన్నారు.

ముస్తాబాద్: ముస్తాబాద్‌లో మందకృష్ణ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజు, సుంచు మల్లయ్య, మాదారి కిషన్, ఎల్లం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దయ్యాల నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు తర్రె లింగం, గౌరవ అధ్యక్షుడు మనోహర్, దయ్యాల పెద్దులు, సభ్యులు దయ్యాల రమేశ్, తర్రె సుదర్శన్, దయ్యాల రాజయ్య, పల్లి గంగాదర్, గొళ్ళెం నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు

గుడుంబా స్థావరాలపై దాడులు

- 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం
- ఇద్దరిపై కేసు



బెల్లం పానకం పారబోస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని ఐదు తండాలపై ఎక్సైజ్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... తండాల్లో నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు మూడు బృందాలుగా విడిపోయి మండలంలోని కిష్టునాయక్ తండా, అల్మాస్‌పూర్, బుగ్గరాజేశ్వర, దేవునిగుట్ట, గుట్టపల్లి చెరువు తండాలపై దాడులు చేశారు. 300 లీటర్ల బెల్లం పానకం, 30 లీటర్ల సాటుసారాను స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పదిమందిని రూ.లక్ష పూచీకత్తుపై తహసీల్దార్ రామచంద్రం ఎదుట బైండోవర్ చేశామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై ప్రణీత్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

రుద్రంగి: గణతంత్ర దినోత్సవం రోజు చికెన్‌తో విందు భోజనం చేసి అంబేడ్కర్‌ను అవమానించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి శిక్షించాలని బీఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులను జీవహింస చేయవద్దని సూచించాల్సిన అధికారులే రైతువేదికలో చికెన్ విందు భోజనం చేయడం సిగ్గుచేటన్నారు. దీంతో అంబేడ్కర్‌ను అవమానపరిచారని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.